ప్రజాశక్తి

శుక్రవారం 15 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న రమాదేవి

వ్యవసాయం లేకపోతే..
అభివృద్ధి లేదు..

- ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించాలి..
- నియంతృత్వ చర్యలు తీసుకుంటే తగిన మూల్యం తప్పదు..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-రేపల్లె

మనం ఎప్పుడూ చూడనటువంటి రీతిలో రైతులు, వ్యవసాయ కూలీలు కరువును ఎదుర్కొంటున్నారని, వ్యవసాయం లేకపోతే అభివృద్ధి లేదన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పేర్కొన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక భూమి నిరుపయోగంగా సాగు లేక ఉండిపోయిందన్నారు. వ్యవసాయ కూలీలకు పని దొరక్క ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువల ద్వారా వస్తున్న నీరు సాగుకు అనువుగా అందకపోవడం ప్రధాన కారణమన్నారు. తీర ప్రాంతంలో పంట కాలువలు గానీ, మురికి కాలువలు గానీ మరమ్మతులు చేయకపోవడం వల్ల తీర ప్రాంత అన్నదాతలకు సాగునీరు అందడం లేదన్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల కారణంగా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పరికరాలపై ఇన్‌పుట్ సబ్సిడీ పెరగడమే కాకుండా, విద్యుత్ ఛార్జీలు రోజురోజుకూ పెంచుతున్నారని చెప్పారు. సచివాలయాలకు ప్రభుత్వ కార్యాలయాలకు వాడుకున్న విద్యుత్ ఖర్చుకు వడ్డీ రూ.1500 కోట్లు కూడా సాధారణ ప్రజల దగ్గర ట్రూఅప్ ఛార్జీల రూపంలో వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ద్వారా రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరిగాయన్నారు. తమది సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసిపి దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యలపై తాము ప్రశ్నిస్తున్నందుకు ▶ 2లో

వాన్‌పిక్ భూముల ఫైళ్ల కదలిక..?

- అధికారులతో సమావేశాలు..
- భూముల్లో రహస్య పర్యటనలు
- రైతులకు ఇస్తామన్న ప్యాకేజీ సంగతి పట్టించుకోని వైనం

చీరాలలోని వాన్‌పిక్ కార్యాలయం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వాన్‌పిక్ ఛైర్మన్ నిమ్మగడ్డ ప్రసాద్ ఇటీవల కాలంలో గోప్యంగా వాన్‌పిక్ భూముల్లో పర్యటించారు. సదరు భూముల గురించి గత 15 సంవత్సరాలుగా పట్టించుకోని వాన్‌పిక్ ఛైర్మన్ పర్యటించడంలో ఆంతర్యం ఏమిటనేది రైతుల ప్రశ్న. సదరు భూములను వేరే సంస్థకు అమ్మేశారని ఆ ప్రయత్నాల్లో భాగంగా అధికార యంత్రాంగంలో ఫైళ్ళ కదలికలు వచ్చాయని తెలుస్తోంది. 15 సంవత్సరాలుగా భూములను పట్టించుకోకుండా కేవలం ఆరు నెలల్లో భూములన్నీ వాన్‌పిక్ పేరుతో ఆన్‌లైన్ చేయడం, వేటపాలెం మండల కార్యాలయంలో కొన్ని రెవెన్యూ రికార్డులు మాయం కావడం, దీనిపై పోలీస్ కేసు కావడం, వాన్‌పిక్‌కు అప్పుడు అమ్మకుండా మిగిలిపోయిన కొన్ని భూములను ఒక మాజీ ప్రజాప్రతినిధి ఇప్పుడు కొనుగోలు చేయడం అనుమానాలకు తావిస్తోంది. మరో వైపు ఆ భూముల్లో సాగు చేసుకున్న రైతుల గుండెలు గుబేలుమంటున్నాయి. వాన్‌పిక్ సంస్థ సదరు భూములు వేరే సంస్థకు అమ్మేయబోతుందని, కొనబోయే వారికి లేదా కొన్నవారికి భూములను చూపడమే నిమ్మగడ్డ రహస్య పర్యటన ఉద్దేశమనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది.

2008 సంవత్సరంలో వాన్‌పిక్ కోసం భూములు సేకరించడం జరిగింది. అప్పట్లో కలెక్టర్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి.. పలు రీతుల్లో రైతులను ఒప్పించి భూములను వాన్‌పిక్ కోసం భూములు సేకరించారు. వాన్‌పిక్ ద్వారా ఈ ప్రాంతంలో జరిగే అభివద్ధిని గోరంతలు కొండంతలుగా చెప్పారు. ఈ మాటలు నమ్మిన రైతులు ఈ ప్రాంతం అభివద్ధి చెందుతుందని అందులో తమకు భాగం ఉంటుందన్న ఆశతో భూములను వాన్‌పిక్‌కు అమ్మడానికి అంగీకరించారు. ప్రభుత్వం కూడా ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా భూములను వాన్‌పిక్‌కు కట్టబెట్టింది. ఆ సందర్భంలో భూములు ఇచ్చిన రైతులకు అనేక వాగ్దానాలు చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు. అభివృద్ధి చేసిన భూముల్లో 25 సెంట్ల ఇంటి స్థలం, అందులో 12 పిల్లర్లతో ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. జత గేదెలు ఇస్తామని కుటుంబంలో ఆడపిల్ల పెళ్లికి ఆర్థికంగా సహకరిస్తామని నమ్మబలికారు. తర్వాత కాలంలో వాన్‌పిక్ పనులు నిలిచిపోయాయి. ఎలాంటి పరిశ్రమలూ రాలేదు. వాన్‌పిక్ ఇచ్చిన హామీలేవీ అమలు జరిగింది లేదు. దాదాపు దశాబ్దంన్నర కాలంగా వాన్‌పిక్ వారు ఈ ఛాయలకు రాలేదు. అప్పటినుంచి సదరు భూములను రైతులే సాగు చేసుకుంటున్నారు.

పదింతలు పెరిగిన భూముల ధరలు

ఈ 15 సంవత్సరాల కాలంలో సముద్ర తీర ప్రాంతంలోని భూముల ధరలు పదింతలు పెరిగాయి. ఎకరా రూ.కోట్లల్లో పలుకుతోంది. సముద్రం తీరం వెంబడి బాగా ఆర్థిక స్తోమత ▶ 3లో

జిల్లా జైలు వద్ద తెలుగుదేశం, జనసేన నేతలు

అక్రమ కేసులకు భయపడం..

తెలుగుదేశం నేతలను పరామర్శించిన దామచర్ల, రియాజ్

5లో ▲

పెద్దల ఆధీనంలోని ప్రభుత్వ భూములను
పేద రైతులకు పంచాలి

- అసైన్డ్ భూమిలో సాగులో ఉన్న పేద రైతులకు హక్కులు కల్పించాలి
- సిపిఎం పాదయాత్ర బృందం డిమాండ్

వంద కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సిపిఎం పోరుబాట పాదయాత్ర..

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండలంలో ప్రభుత్వానికి చెందిన వేలాది ఎకరాల భూములు ఉన్నాయని, ఆ భూముల్లో అత్యధిక భాగం భూమి రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దల ఆధీనంలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సిపిఎం పోరుబాట-పాదయాత్ర బృంద నాయకుడు జివి కొండారెడ్డి పేర్కొన్నారు. పెద్దల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను పేద రైతులకు పంచాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధితో పాటు వెలిగొండ ప్రాజెక్టు, దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ వంటి అంశాలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10న దొనకొండలో ప్రారంభమైన సిపిఎం పోరుబాట పాదయాత్ర ఐదో రోజైన గురువారం నాటికి 100 కిలోమీటర్లు పూర్తి చేసుకుని తర్లుపాడు చేరుకుంది. సీతానాగులవరం, తర్లుపాడు, చెన్నారెడ్డిపల్లి, నాగెళ్లముడుపు గ్రామాల మీదుగా తాడివారిపల్లికి చేరింది. ఈ సందర్భంగా తర్లుపాడులో బస్టాండు సెంటరులో ఏర్పాటు చేసిన సభలో జివి.కొండారెడ్డి మాట్లాడారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. ఆ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వ్యక్తులు తర్లుపాడు మండలంలోని వేలాదిగా ఉన్న ప్రభుత్వ ▶ 3లో

హిందీ భాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్‌లో గురువారం హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ వేడుకలను ప్రారంభించిన స్కూల్ ప్రిన్సిపల్ ఎంసీఎస్ శాస్త్రి మాట్లాడుతూ మన జాతీయ భాషగా హిందీ భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్మార్ట్ జాన్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో అఖిలభారత ప్రజానీకాన్ని ఏకతాటిపై నడిపించేందుకు హిందీ భాష బాగా దోహద పడిందని తెలిపారు. హిందీ భాషోన్నతికి కారుకులైన కవులను గూర్చి వివరించి వారికి అభినందనలు తెలియజేశారు. స్కూల్లో హిందీ ఉపాధ్యాయుని వై.మాలతి బాలబాలికలచే హిందీ కవితలు గేయాలు పటింపజేసి బాలబాలికలచే కత్యాలు చేయించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పి శ్రీనివాసరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని కలనూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. హిందీ దివస్ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు సిహెచ్‌వి మహేశ్వరసుబ్బారావు విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరావు, పాఠశాల ఉపాధ్యాయులు బి.రామకష్ణ, సిహెచ్.లక్ష్మణరావు, వై.రామిరెడ్డి, బి.మల్లికార్జునరావు, బి.శ్రీరాములు, కె.సులోచన, రాణి, శ్రీరామచంద్రమూర్తి, సిహెచ్.కష్ణారెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయం లేకపోతే అభివృద్ధి లేదు..

(మొదటిపేజీ తరువాయి)

సిపిఎం కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సమస్యలపై మాట్లాడే ప్రతిపక్ష పార్టీల పట్ల, ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్భంధాన్ని ఖండించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరెస్టుల తీరు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ లేదా వేమూరు నియోజకవర్గం, భట్టిప్రోలు తెలుగుదేశం నాయకులు ఇంట్లో చొరబడి అతని మీద దాడి చేయడం, అతని భార్య మీద దాడి చేయడం, అక్రమ కేసులు బనాయించడం బాధాకరమన్నారు. ఇది ఏ ప్రజాప్రభుత్వానికి సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధంగా నియంతతమైన చర్యలు తీసుకుంటే తగిన మూల్యం తప్పదన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై అక్టోబర్ 22 నుంచి నవంబర్ 7 వరకు సిపిఎం ఆధ్వర్యంలో బస్సుయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. నవంబర్ 7న విజయవాడలో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, కమిటీ సభ్యులు కేవీ.లక్ష్మణరావు, కె.ఆశీర్వాదం పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిప్యూటీ డిఇఒ రోజారాణి అన్నారు. కొత్తపట్నంలో బిఎస్ఎన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆమె నేతృత్వంలో 15 మంది బృందం సహాయంతో తరగతి గదిలోని అన్ని సెక్షన్ల విద్యార్థుల పుస్తకాలను, వారి ప్రత్యేక చేతిరాత పుస్తకాలను గురువారం పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి రిపోర్టును పరిశీలకులు డిప్యూటీ డిఇఒకు తెలియజేశారు. డిప్యూటీ డీఈవో స్కూల్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

In The Count of The Principal Senior Civil Judge at. Bapatla

I. P. No: 14/2023

Between:
1). Shaik Noorjahan,
w/o. shaik Rahaman Muslim Age 45 years House Wife, R/o, D. NO:7-667, Karlapalem (PO)Bapatla(Dist)
......petitionr.

V/s

1). Shaik kali, W/o Subhani, Muslim, Age70 years,Pathuru, Karlapalem (P.0) & (M) Bapatla (Dist) .
2)Shaik Jameela, W/o Samibulla Muslim, Age 50 years, R/o pathurur,Karlapalem (P.0) & (M.0), Bapatla (Dist).
3)Shank Jareena, W/o. Samibulla, Muslim ,Age 50 years, R/o Beside Masque pathuru, Karlapalem (P.O) & (M.O), Bapatla (Dist)
4)Shaik safoora, w/o sebera Nasuru Muslim, Age 65 years, R/o Agraharam Bazar, karlapalem (P0) & (M) Bapatla (Dist).
5). Shaik Shamshad, w/o. Jilani Muslim, Age 30 years, R/o Beside P.K.R. college, Karlapalem (P.0) & (M), Bapatla (Dist).
6)Shaik Taharun, W/o Usman, Muslim. Age 55 years, R/o Beside P.K.R .college, Karlapalem (P.O) & (M), Bapatla (Dist)
7). Shaik kamimun, W/o Kalesha Muslim. Age 40 years, R/o patheru, Karlaplem (Po) (M), Bapatla (Dist)........Respondents

ఈ నెంబర్ I.P.లో పిటిషనర్ అయిన SK నూర్జహాన్ బాకీలు తీర్చలేక ఆర్థిక స్థోమత దెబ్బతిని అప్పులు బాధలు భరించలేక దివాళా పిటిషన్ దాఖలు చేసికొనియున్నారు. ఈమెకు ఇంకా ఎవరైనా అప్పు ఇచ్చి ఉన్నయెడల శ్రీకోర్టు వారి యెదుట ది. 25-09-2023 ఉదయం 10:30 గం.లకు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలుతెలుపుకోవలెను. లేని యెడల పిటిషనర్ కోరిన విధముగా తీర్మానించ బడును.

ఇట్లు
పిటిషనర్ తరుపు న్యాయవాది
నల్లమోతు సుబ్బారావు
బాపట్ల.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO : 323/2022

బిట్వీన్
ఇర్రి అనంతలక్ష్మి ....వాది
వర్సెస్
షేక్ మహబూబ్ సుభాని .... ప్రతివాది
To
షేక్ మహబూబ్ సుభాని S/o, ఖాసిం సాహెబ్, ముస్లిం, వయస్సు 55 సంవత్సరములు, రికార్డు అసిస్టెంట్, C/o. హెడ్ మాస్టర్, జిల్లా పరిషత్ హైస్కూల్, చెరుకూరు, చెరుకూరు పోస్ట్, పర్చూరు మండలం, బాపట్ల డిస్ట్రిక్ట్-523 169

పై నెంబర్ దావాలో వాది మీ మీద రికవరీ అఫ్ మనీ కోసం దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు ఎన్ని మార్లు సమన్లు పంపిన సదరు సమన్లు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు అని శ్రీ కోర్టు వారు భావించి సదరు నోటీసు ఈ ప్రకటన ద్వారా జారి అగుటకు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున మీకు పై నెంబర్ గల దావాలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ది.25-09-2023 ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్ట్ వారి ఎదుట మీరు గాని మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనవలసినది. లేని యెడల మీ పరోక్షమున దావా విచారించి తీర్మనింప బడునని తెలియపరచడం అయినది.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

హియరింగ్ తేది : 25-09-2023

ఇట్లు
శ్రీకాంత్ ఠాకూర్
రామకృష్ణ ఠాకూర్,
యం.అశోక్ కుమార్,
ఆర్. మోహనరాణి,
రామకృష్ణ యం
కే.నవీన్,
న్యాయవాదులు,
C/o. THAKUR'S OFFICE,
చీరాల.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్.నెం.167/2020

నారపుశెట్టి ప్రమీల ...వాది
వర్సెస్
అచ్చునాల ధనలక్ష్మి వగైరా ...ప్రతివాద్లు
టు,
డి2- అచ్చునాల శివ అలియాస్ శివకుమారు
తండ్రి లేటు అచ్చునాల శ్రీను,
డోరు నెం. 14-137, పుచ్చలమిట్ట,
దరిశి గ్రామం, దరిశి మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది దావా పరిహారము కోరి మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తే. 28-09-2023 ది ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 28.09.2023

వద్దమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్,
దరిశి **దరిశి, ప్రకాశం జిల్లా.**
తేది : 14.09.2023 **సెల్ :9440109385**

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.520/2020

ఇన్

ఒ.ఎస్.నెం.167/2020

నారపుశెట్టి ప్రమీల ....వాది/పిటీషనరు
వర్సెస్
అచ్చునాల ధనలక్ష్మి వగైరా...ప్రతివాద్లు/రెస్పాండెంట్స్
టు,
ఆర్2- అచ్చునాల శివ అలియాస్ శివకుమారు
తండ్రి లేటు అచ్చునాల శ్రీను,
డోరు నెం. 14-137, పుచ్చలమిట్ట,
దరిశి గ్రామం, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషనరు, పిటీషనులో పరిహారము కోరి మీపై పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తే. 28-09-2023 ది ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.

వాయిదా తేది : 28.09.2023

వద్దమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్,
దరిశి **దరిశి, ప్రకాశంజిల్లా.**
తేది :14-09-2023 **సెల్ :9440109385**

దావా సమను

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.12/2022

Between
ఆసాది రామచంద్రారెడ్డి .. వాది
And
ఆసాది మంగారెడ్డి మరియు ఇతరులు.. ప్రతివాదులు
To:
11వ ప్రతిపాది చిరునామా :
శీలం శ్రీధర్ తండ్రి శ్రీనివాసరెడ్డి, ఉద్యోగి ఇంటి నెం. 3-20, పాతచీరాల గ్రామము, చీరలనగర్ గ్రామ పంచాయితి,చీరాల మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు గల దావాను మీపై మరియు ఆసాది మంగారెడ్డి మరియు ఇతరులపై పర్మినెంట్ ఇంజక్షన్ దావాను మీపై దాఖలు చేసియున్నారు. దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా, ది. 21-09-2023న ఉదయం గం. 10.30 ని.లకు పై నంబరు దావాలో శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయంగా గాని మరియు వకీలుద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్నచో తెలుపు కొనవలసినదిగా లేనియెడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానము చేయబడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: ది. 21-09-2023
చీరాల
తేది: 13-09-2023 ఇట్లు
ఆర్.వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, చీరాల

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా క్లయింట్లు 1) ప్రకాశం జిల్లా, పొన్నలూరు మండలం, పొన్నలూరు గ్రామం, డోర్ నెం.1-240 రులో నివాసం కమ్మ బసవ నాగేశ్వరరావు గారి కుమారుడు కమ్మ మహిమ తేజ, 2) ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, తుమ్మకూరుపాలెం గ్రామం, డోర్ నెం. 4-123-బి రులో నివాసం షేక్ ఖాజావలి గారి కుమారుడు షేక్ మహమ్మద్ రఫీ అనువారలు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయుట ఏమనగా నా క్లయింట్లు ఇరువురు తేది. 02.09.2023న ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేరిన పెళ్ళూరు, ఈస్ట్ రోడ్డు, డోర్ నెం.2-73 రులో నివాసం ఈమని జాలయ్య గారి కుమారుడు ఈమని శివ గారి వద్ద నుండి నివేశన స్థలమునకు విక్రయ ఖరారు అగ్రిమెంటు ద్వారా ఈ దిగువ షెడ్యూలులోని 416.6/9 చ.గ.లు లేక 52 గదుల 6 చ.అ.ల నివేశన స్థలమును కొనుగోలు చేసి ప్రస్తుతము నా క్లయింట్లు షెడ్యూలు దాఖలా ఆస్థిని రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధపడి ఉండియున్నారు. ఈ షెడ్యూలు దాఖలా ఆస్థి గురించి ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోపు నా క్లయింట్లుకు గానీ, ఈ దిగువ ఉదహరించిన సెల్ ఫోన్ నెంబరుకు గానీ తెలియపరచగలరు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు స.రి. యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో చేరిన అన్నవరప్పాడు, పోతురాజుపాలెం నందలి, 6వ వార్డు, 6వ ల్లాకు, అన్నవరప్పాడు గ్రామ సర్వే నెం.106/1, 106/2 ర్లులో ప్లాను దాఖలా ప్లాటు నెం.183 రులోని 416.6/9 చ.గ.లు ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు :30అ.ల వెడల్పు గల బజారు -యీ దిశ50 అ.లు
దక్షిణం :ప్లాటు నెం.182రులోని స్థిరాస్థి -యీదిశ 75అ.లు
పడమర:ప్లాటు నెం. 181రులోని స్థిరాస్థి -యీదిశ 50అ.లు
ఉత్తరం : నిల్వ స్థలం - యీ దిశ 75 అ.లు,

ఇట్లు
కె.నాగేశ్వరరావు
అడ్వకేటు,ఒంగోలు
సెల్ నెం : 9703102929

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుటఏమనగా నా క్లయింటు హైదరాబాదు, యల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ, జయ ప్రకాష్ నగర్, డోర్ నెం.8-3-318/6/3/13/20 రులో గల ఇంటిలో నివశించుచున్న తానిగుండాల వెంకటరామిరెడ్డి గారి కుమారుడు తాని గుండాల సుధాకర్ రెడ్డి అనువారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయుట ఏమనగా నా క్లయింటు తేది. 24.08.2023న ఒంగోలు టౌన్, పోతురాజుపాలెం, డోర్ నెం. 56-1-9ఎ రులో నివాసం గోళ్ళమూడి వెంకయ్య గారి కుమారుడు గోళ్ళమూడి వెంకటేశ్వర రావు గారి వద్ద నుండి నివేశన స్థలమునకు విక్రయ ఖరార్ అగ్రిమెంటు ద్వారా ఈ దిగువ షెడ్యూలులోని 416,6/9 చ.గ.లు లేక 52 గదుల 6 చ.అ.ల నివేశన స్థలమును కొనుగోలు చేసి ప్రస్తుతము నా క్లయింటు షెడ్యూలు దాఖలా అస్థిని రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధపడి ఉండియున్నాడు. ఈ షెడ్యూలు దాఖలా ఆస్థి గురించి ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోపు నా క్లయింటుకు గానీ, ఈ దిగువ ఉదహరించిన సెల్ ఫోన్ నెంబరుకు గానీ తెలియపరచగలరు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు స.రి. యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో చేరిన అన్నవరప్పాడు, పోతురాజుపాలెం నందలి, 6వ వార్డు, 6వ బ్లాకు, అన్నవరప్పాడు గ్రామ సర్వే: నెం.106/1, 106/2 ర్లులో ప్లాను దాఖలా ప్లాటు నెం. 175 రులోని 416.6/9 చ.గ.లు ఖాళీస్థలమునకు హద్దులు:
తూర్పు :30అ.ల వెడల్పు గల బజారు - యీదిశ50 అ.లు
దక్షిణం :ప్లాటునెం.174రులోని స్థిరాస్థి -యీదిశ 75 అ.లు
పడమర: ప్లాను తాలూకు నిల్వ స్థలం -యీ దిశ50 అ.లు
ఉత్తరం : ప్రస్తుత ప్లాను దాఖలా 40 అ.ల వెడల్పు గల బజారు - యీ దిశ 75 అ.లు,

ఇట్లు
కె.నాగేశ్వరరావు
అడ్వకేటు,ఒంగోలు
సెల్ నెం : 9703102929

మహాజన సభ సమావేశపు నోటీసు

ది గిద్దలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, రిజిష్టర్ నెంబర్ **Q70,** యాదవ బజార్, గిద్దలూరు గిద్దలూరు మండలం. సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొన్న ఎజెండాలోని వివిధ అంశములపై చర్చించుటకు తేది 30-09-2023 శనివారం ఉదయం 11-00గంటలకు సంఘం ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా.
1.సంఘమునకు సంబంధించిన 2022- 23 ఆడిట్ నివేదిక చర్చించుట గురించి.
2.సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పులను రాబట్టుకొనుటకుగాను లీగల్ చర్యలు చేపట్టుట గురించి.
3.01-04- 2023 నుండి30-09-2023 వరకు జరిగిన సంఘం యొక్క పాలకవర్గ సమావేశముల తీర్మాణములను ఆమోదించుట గురించి.
4. ఇతర విషయములు సంఘ చైర్ పర్సన్ ఆదేశముల ప్రకారం చర్చించుట గురించి.
5. సంఘములో 300/- రూపాయలు కంటే తక్కువ షేర్ ధనం కలిగి ఉన్న సభ్యులు తేది 30-09-2023 లోగా 300/-రూపాయలు సభ్యత్వం చెల్లించి సభ్యత్వం కొనసాగించుకోగలరు. లేనియెడల సభ్యత్వం రద్దు చేయబడును.

ఇట్లు, కందుల వెంకట రమణారెడ్డి, చైర్ పర్సన్, ది గిద్దలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్. రిజిస్టర్ నెంబర్ Q70, యాదవ బజార్ గిద్దలూరు,గిద్దలూరు మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ది సంజీవరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, రిజిష్టర్ నెంబర్ **Q9,** సంజీవరావుపేట గ్రామం, గిద్దలూరు మండలం సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొన్న ఎజెండాలోని వివిధ అంశములపై చర్చించుటకు తేది 30-09-2023 శనివారం ఉదయం 11-00గంటలకు సంఘం ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా.
1.సంఘమునకు సంబంధించిన 2022- 23 ఆడిట్ నివేదిక చర్చించుట గురించి.
2.సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పులను రాబట్టుకొనుటకుగాను లీగల్ చర్యలు చేపట్టుట గురించి.
3. 01-04- 2023 నుండి30-09-2023 వరకు జరిగిన సంఘం యొక్క పాలకవర్గ సమావేశముల తీర్మాణములను ఆమోదించుట గురించి.
4. ఇతర విషయములు సంఘ చైర్ పర్సన్ ఆదేశముల ప్రకారం చర్చించుట గురించి.
5. సంఘములో 300/- రూపాయలు కంటే తక్కువ షేర్ ధనం కలిగి ఉన్న సభ్యులు తేది 30-09-2023 లోగా 300/-రూపాయలు సభ్యత్వం చెల్లించి సభ్యత్వం కొనసాగించుకోగలరు. లేనియెడల సభ్యత్వం రద్దు చేయబడును.

ఇట్లు, సంగన అంకిరెడ్డి, చైర్ పర్సన్, ది సంజీవరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్. రిజిస్టర్ నెంబర్ Q9, సంజీవరావుపేట గ్రామం, గిద్దలూరు మండలం.

కొనసాగుతున్న ఎంఆర్‌పిఎస్ దీక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అత్యవసర పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక కలెక్టరేట్ వద్ద జరుగుతున్న దీక్షలకు వికలాంగ హక్కుల పోరాట సమితి నాయకులు సంఘీభావం తెలియజేశారు. దీక్షా శిబిరానికి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ జాతీయ కార్యదర్శి ఆనాల సురేష్ మాట్లాడుతూ దేశంలో మానవతా ఉద్యమం ఏదైనా ఉందంటే అది మాదిగ దండోరా అని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈనెల 18 నుంచి 22 వరకు జరిగే అత్యవసర పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని బిజెపికి విజ్ఞప్తి చేశారు. లేకపోతే 20 24 ఎన్నికల్లో మాదిగలతో పాటు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాజకీయ గుణపాఠం చెబుతామని సురేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో జొన్న బాలాజీ, చిప్పలపల్లి సురేష్, పి రాజేష్, భారతి, మోజెస్, జానపాటి సుబ్బారావు, ఇక్బాల్, శ్రీకాంత్, బాషా. నారాయణ. షేక్ జిలాని. అనిల్ కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైతే ప్రతి ఒక్కరికీ లబ్ధి

టంగుటూరు : వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు అన్నారు. గురువారం మండలంలోని కందులూరు గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా మంజూరైన 49 మందికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పసుమర్తి ఈశ్వరమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రామరాజు మాట్లాడుతూ గ్రామంలో ఈసారి పెద్ద ఎత్తున డప్పు కళాకారులకు పింఛన్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె కృష్ణ కిషోర్, వైసిపి నాయకులు మన్నం వెంకయ్య, ఉప్పలపాటి సత్యనారాయణరాజు, రామిశెట్టి దాసయ్య, పసుమర్తి ఆనంద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

శింగరాయకొండ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల శింగరాయకొండ మండల స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 బాల బాలికల ఎంపికలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ-2 ఆవుల శ్రీనివాసులు హాజరయ్యారు. వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి ఉపాధ్యాయులు హరేరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ విద్యాసంస్థల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు 200 వరకు పాల్గొన్నారు. శింగరాయకొండ మండల కన్వీనర్ కె మాలాద్రి, పిల్లి హజరత్తయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు సయ్యద్ జంషీర్, అబ్దుల్‌లు పాల్గొన్నారు.

పేద రైతులకు పంచాలి

(మొదటిపేజీ తరువాయి)

భూములను కాజేసే పనిలో ఉంటున్నారన్నారు. నేటికీ వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతమైందన్నారు. ఎన్నో విచారణలు చేపట్టినా మొక్కుబడిగానే సాగాయన్నారు. తర్లుపాడు మండలంలో అత్యధికంగా పేద రైతులు ఉన్నారన్నారు. సాగు చేసుకునే వారికి ప్రభుత్వం భూమిని కేటాయిస్తే ఉపయోగం ఉంటుందన్నారు. అర్హత కలిగిన వ్యవసాయ కూలీలకు భూములు పంచాలన్నారు. ఇక్కడ భూబాగోతాలపై రెవెన్యూ అధికారులు పలు దఫాలుగా సస్పెండ్‌కు గురైన విషయాన్ని గుర్తు చేశారు. తర్లుపాడు మండలంలోనూ కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. కరువు మండలంగా ప్రకటించి ఇక్కడి రైతులను ఆదుకోవాలని కోరారు. పాదయాత్రలో ఏ గ్రామం వెళ్లినా వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడాలని కోరుతున్నారన్నారు. ఇక్కడ ప్రజలకు ఆ ప్రాజెక్టు ఎంత అవసరమో ప్రభుత్వం గుర్తించాలన్నారు. రెండున్నర దశాబ్ధాలుగా వెలిగొండను పూర్తి చేయకపోవడంలో పాలకుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం తలచుకుంటే వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తవ్వాల్సి ఉందన్నారు. ప్రజలు ఉద్యమం వైపు కదిలితే తప్ప పాలకులు మాట వినరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, తాగు, సాగునీటి అవసరాలు తీర్చే వెలిగొండను పూర్తి చేయాలని, నిర్వాసితులను ప్యాకేజితో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటే మార్కాపురం జిల్లాగా వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర బృందం ముందుకు సాగేందుకు పార్టీ నేత గుమ్మా బాలనాగయ్య కీలక బాధ్యతలు నిర్వహించారు. యేర్వ పాపిరెడ్డి సహకారం అందించారు. పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా నాయకురాళ్లు బి.కల్పన, కె.రమాదేవి తర్లుపాడులోని ఆర్‌బికె కేంద్రం వద్ద మొక్కలు నాటారు. పాదయాత్రలో డికెం రఫి, కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, వినోద్, బి.రఘురామ్, మాల్యాద్రి, బాలకోటయ్య, బి.కల్పన, కంకణాల రమాదేవి పాల్గొన్నారు.

పాదయాత్ర 100 కి.మీ పూర్తయిన సందర్భంగా మొక్కలు నాటుతున్న సిపిఎం నేతలు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలయ్య

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన కంభాలపాడు పూర్వపు పంచాయతీ వార్డు సభ్యులు మల్లాపురం బాలయ్య(55) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఉదయం పోతవరం గ్రామంలో మంచినీటి సరఫరాకు డీప్‌బోరు ఆన్‌చేసి కంభాలపాడు గ్రామానికి వెళుతుండగా సబ్‌స్టేషన్ వద్ద గిద్దలూరు నుంచి వస్తున్న కారు ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో బాలయ్య రహదారిపై పడిపోయాడు. తలకు బలమైన గాయం అయి తీవ్ర రక్తస్రావంతో అక్కడిక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు అక్కడికి చేరుకుని ప్రమాదానికి కారణమైన కారును అదుపులోకి తీసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు గతంలోని పూర్వపు కంంభాలపాడు గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యులుగా రెండు ధపాలు పని చేశాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాలయ్య మృతికి పలువురు సంతాపం తెలిపారు.

వాన్‌పిక్ భూముల ఫైళ్ల కదలిక.?

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నవారు ఇతర ప్రాంతాలనుంచి కూడా వచ్చి భూముల కొనుగోళ్లు జరిపారు. వందల ఎకరాల్లో రిసార్ట్స్ ప్రారంభించారు. ఇప్పుడు వాన్‌పిక్ సంస్థ మరో సంస్థకు ఈ భూములు అమ్ముకుంటే గతంలో రైతులకు ప్రకటించిన ప్యాకేజీల సంగతేమిటి? అప్పట్లో రైతుల దగ్గర ఎకరాకు రూ.ఒకటిన్నర లక్షలు మాత్రమే ఇచ్చి కొనుగోళ్లు చేశారు. ఈ మేరకు అప్పటి ప్రభుత్వం జీవో కూడా భూములను వారికి కట్టబెట్టింది. ప్రస్తుతం ఈ భూములు కూడా రూ.50 లక్షల పై మాటే పలుకుతున్నాయి. ఎలా చూసినా రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో వాన్‌పిక్ భూముల కొనుగోలులో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు, పైరవీలు జరిగాయనే ఆరోపణలున్నాయి. అనంతర కాలంలో ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్) ఈ భూములను అటాచ్ చేసింది. వాన్‌పిక్ భూముల కేసు హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. ప్రస్తుతం ఈ భూములపై యధాతథ స్థితి కొనసాగుతోంది. దీంతో పాటు 2008లో రైతుల తరపున వేసిన పిల్ విచారణ జరుగుతోంది. 2009లో అక్రమంగా జరిగిన భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేశారు. వాన్‌పిక్ భూములపై పలు వివాదాలు ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం ఈ భూములను ఆన్‌లైన్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడు కూడా వాన్‌పిక్ భూముల వైపు రాని సంస్థ ఛైర్మన్ నిమ్మగడ్డ ప్రసాద్ ఇటీవల ఆ భూముల్లో పర్యటించారు. సదరు భూములను అమ్మేస్తున్నారనే ప్రచారం నేపథ్యంలో అధికార యంత్రాంగంలో ఫైళ్ళ కదలికలు వచ్చాయని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వాన్‌పిక్ భూములపై ఎలాంటి ప్రకటన రాలేదు. అన్నీ తెలిసి చోద్యం చూస్తున్నట్లు ప్రభుత్వ వైఖరి ఉంది.

వాన్‌పిక్ భూములను రైతులకు ఇవ్వాలి

గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతులు ఏ లక్ష్యం కోసం వాన్‌పిక్‌కు భూమిని ఇచ్చారో అది నెరవేరలేదు. భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు ఇవ్వాల్సిన రాయితీలేవి వారికి దక్కలేదు. అభివృద్ధి జరిగే పరిస్థితులు లేవు. కోర్టు కేసులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాన్‌పిక్ భూముల్లో ఎలాంటి అమ్మకాలు, కొనుగోలు చేయడం చట్టరీత్యా చెల్లుబాటు కాదు. కార్పొరేట్ పెద్దల వ్యాపారం కోసమో, రియల్ ఎస్టేట్ కోసమో రైతులు అతితక్కువ ధరకు భూములు ఇవ్వలేదు. వాన్‌పిక్ కోసం రైతుల నుంచి సేకరించిన భూములను తిరిగి రైతులకే ఇవ్వాలి.

పి.కొండయ్య,
వాన్‌పిక్ వ్యతిరేక పోరాట కమిటీ నేత

ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారు వివరాలు పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్సై శ్రీహరి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థలం యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయరాదని , వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలనే వారు అధికారుల ద్వారా తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. నిబంధనల మేరకు అనుమతులను జారీ చేస్తామన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-దరిశి

14, 17 సంవత్సరాల బాల బాలికలకు వాలీబాల్ పోటీలు నియోజకవర్గ స్థాయిలో జరగగా వాటిని ఎంఇఒలు కె రఘురామయ్య, రమాదేవిలు ప్రారంభించారు. గురువారం స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాలేషావలి, ఖాదర్‌మస్తాన్ ఆద్వర్యంలో జరిగాయి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీరానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల నుంచి 120 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పిఇటి సోము అంజిరెడ్డి, సాంబశివయ్యలు తెలిపారు.

మహాజన సభ సమావేశపు నోటీసు

ది రామాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, రిజిష్టర్ నెంబర్ OA 87,రామాపురం గ్రామం,రాచర్ల మండలం సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొన్న ఎజెండాలోని వివిధ అంశములపై చర్చించుటకు తేది 30-09-2023 శనివారం ఉదయం 11-00గంటలకు సంఘం ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా.

1.సంఘమునకు సంబంధించిన 2022- 23 ఆడిట్ నివేదిక చర్చించుట గురించి.

2.సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పులను రాబట్టుకొనుటకుగాను లీగల్ చర్యలు చేపట్టుట గురించి.

3.01-04- 2023 నుండి30-09-2023 వరకు జరిగిన సంఘం యొక్క పాలకవర్గ సమావేశముల తీర్మాణములను ఆమోదించుట గురించి.

4.ఇతర విషయములు సంఘ చైర్ పర్సన్ ఆదేశముల ప్రకారం చర్చించుట గురించి.

ఇట్లు, మదిరే శ్రీరంగారెడ్డి, చైర్ పర్సన్, ది రామాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్. రిజిష్టర్ నెంబర్ OA87.రామాపురం గ్రామం, రాచర్ల మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ది ఇడమకల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, రిజిష్టర్ నెంబర్ **Q 227**, ఇడమకల్లు గ్రామం, కొమరోలు మండలం. సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొన్న ఎజెండాలోని వివిధ అంశములపై చర్చించుటకు తేది 30-09-2023 శనివారం ఉదయం 11-00గంటలకు సంఘం ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా.

1.సంఘమునకు సంబంధించిన 2022- 23 ఆడిట్ నివేదిక చర్చించుట గురించి.

2.సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పులను రాబట్టుకొనుటకుగాను లీగల్ చర్యలు చేపట్టుట గురించి.

3. 01-04- 2023 నుండి30-09-2023 వరకు జరిగిన సంఘం యొక్క పాలకవర్గ సమావేశముల తీర్మాణములను ఆమోదించుట గురించి.

4. ఇతర విషయములు సంఘ చైర్ పర్సన్ ఆదేశముల ప్రకారం చర్చించుట గురించి.

ఇట్లు, ఎదురు శ్రీనివాసరెడ్డి, చైర్ పర్సన్, ది ఇడమకల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్. రిజిష్టర్ నెంబర్ Q227 ఇడమకల్లు గ్రామం, కొమరోలు మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ది రాచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, రిజిష్టర్ నెంబరు **P368**, రాచర్ల గ్రామం,రాచర్ల మండలం. సంఘ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొన్న ఎజెండాలోని వివిధ అంశములపై చర్చించుటకు తేది 30-09-2023 శనివారం ఉదయం 11-00గంటలకు సంఘం ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా.

1.సంఘమునకు సంబంధించిన 2022- 23 ఆడిట్ నివేదిక చర్చించుట గురించి.

2.సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదా మీరిన అప్పులను రాబట్టుకొనుటకుగాను లీగల్ చర్యలు చేపట్టుట గురించి.

3. 01-04- 2023 నుండి30-09-2023 వరకు జరిగిన సంఘం యొక్క పాలకవర్గ సమావేశముల తీర్మాణములను ఆమోదించుట గురించి.

4. ఇతర విషయములు సంఘ చైర్ పర్సన్ ఆదేశముల ప్రకారం చర్చించుట గురించి.

ఇట్లు, ఉలాపు లింగన్న, చైర్ పర్సన్, ది రాచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్. రిజిష్టర్ నెంబర్ P368,రాచర్ల గ్రామం, రాచర్ల మండలం.

గుర్రం జాషువా జయంతి వేడుకలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-దరిశి

ఈనెల 20వ తేదీన నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు జరుగుతాయని వాటిని జయప్రదం చేయాలని మోటారు హెవికల్ ఇన్‌స్పెక్టరు రవికుమార్ అన్నారు. గురువారం ఆర్‌డిఒ కార్యాలయంలో కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గట్టుపల్లి ప్రసాద్, ప్రేమ్‌కుమార్, ప్రభాకర్, జోషి, కోటేష్ లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : మంత్రి మేరుగ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఓలేరులో గురువారం జరిగిన గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగర్జున పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఇప్పటికే లబ్ధి పొందిన లబ్ధిదారులకు కర పత్రాలు అందజేశారు. సంక్షేమ పాలన జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని అన్నారు. సిఎం అందజేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు మరోమారు ఆయన ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎవరికైనా పథకాలు అందకపోతే గ్రామ వాలంటీర్ల ద్వారా మరో మారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి మెరుగ

గడప గడపకు కార్యక్రమంలో మంత్రి మేరుగ

రంగారావు, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయభాస్కరి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీదేవి ఉన్నారు.

కర్లపాలెం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉపసబాపతి, బాపట్ల ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో

పెన్షన్లు పంపిణీ చేస్తున్న కోన రఘుపతి

173మందికి నూతన పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా సచివాలయం, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్ కోసం పడిగాపులు కాసి అధికారులు చుట్టూ తిరిగే వరన్నారు. వైసిపీ ప్రభుత్వంలో నేరుగా వాలంటీర్ లబ్ధిదారుల ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయటమే జగనన్న లక్ష్యం అన్నారు. లబ్ది పొందిన ప్రతి కుటుంబం రాబోయే రోజుల్లో జగనన్నతో కలసి నడిచి మరల వైసిపీని అధికారంలో ఉండేలా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిపిఒ దాసరి రాంబాబు, ఎఎంసి చైర్మన్ సీతారామిరెడ్డి, ఎంపీపీ యారం వనజ, జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, ఎంపీటీసీలు తాండ్ర సాంబశివరావు, ఆసిఫ్ ఆలీ, కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్ పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య

నూతనంగా 314 పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - నగరం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ చింతల శ్రీ కృష్ణయ్య అన్నారు. మండలంలో కొత్తగా మంజూరైన 314మంది లబ్ధిదారులకు పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. అర్హతే ప్రాతిపదికగా లబ్దిదారులందరికి పింఛన్లు అందజేస్తున్న ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. పాదయాత్ర సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ను రూ.3వేల వరకు పెంచుకుంటూ పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాన్యం నాగమణి, పెద్దపల్లి గొళ్ళపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బెల్లంకొండ పోలేరు, వెంకటరామయ్య, మండల పరిషత్ ఉపఅధ్యక్షులు కేసన లక్ష్మీ భ్రమరాంబ, వెంకటేశ్వరరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, చింతల పవన్ కుమార్, తాడివాక అనీల్, పాగోలు సుజాత ,వెంకటేశ్వరరావు, ఎంపిటిసి లుక్కా బాపనయ్య, ఎస్కె కరీమ్ పాల్గొన్నారు.

పెన్షన్లు అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

అర్హులందరికీ పింఛన్లు: కరణం

ప్రజాశక్తి - వేటపాలెం

సిఎం వైఎస్ జగన్ పాలనలో అర్హులందరికీ పెన్షన్ అదే విధంగా కృషి జరుగుతుందని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో నూతనంగా మంజూరైన 306మందికి పెన్షన్లు పంపిణీ చేశారు. జగనన్న సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కళ్ళు జగనన్నకు బాసటగా నిలవాలని కోరారు. నెలరోజుల క్రితమే 287మందికి నూతన ఫంక్షలను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, తహశీల్దారు అశోక్ వర్ధన్, ఎంపిడిఒ రూతమ్మ, బట్ట లీలాప్రసాద్, పృధ్వి చంద్రమోహన్, కట్టా గంగయ్య, ఆవుల అశోక్, బొడ్డు సుబ్బారావు, జంగిలి రాముడు, పులి హరికృష్ణ, బుర్ల శివ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి నక్క ఆనందబాబు

సాయిబాబుపై దాడి చేయడం హేయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అరెస్టుతో గృహనిర్బంధంలో ఉన్న తూనుగుంట్ల సాయిబాబాపై దాడి చేయటం హేయమైన చర్యని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయిబాబాపై దాడి స్థానిక శాసనసభ్యుని కను సన్నల్లోనే జరిగిందని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా బెదిరేది లేదన్నారు. సాక్షాత్తు ఏఎస్ఐ, ఇరువురు కానిస్టేబుల్లో సమక్షంలో దాడి జరిగినా ఎలాంటి చర్యలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా, మాజీ ఎంపీపీ తునుగుంట్ల లక్ష్మీపార్వతి, టిడిపి అధ్యక్షులు వాకా శేషుబాబు, బట్టు మల్లికార్జునరావు, సిరాజుద్దీన్, కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, కుక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : బలరాం

ప్రజశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్లలో గురువారం జరిగిన నూతన పింఛన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందిస్తూ సుపరిపాలన అందిస్తున్న వ్యక్తి సిఎం జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన్ను తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఎం వైఎస్ జగన్ సహకారంతో చీరాలను అభివృద్ధిలోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. అనంతరం పురపాలక సంఘ పరిధిలో 426, మండలంలో 361మందికి నూతన పింఛన్

పెన్షన్లు అందజేస్తున్న ఎంఎల్ఎ కరణం బలరాం, వెంకటేష్

నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఎంపీడీవో నేతాజీ, కమిషనర్ కె రామచంద్రారెడ్డి, డీఈ ఏసయ్య, పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో వెంకటేష్

ఇంటింటికీ సంక్షేమం

ప్రజశక్తి - చీరాల : ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయమని ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని పేరాల శృంగారపేటలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కొండ్రుబాబ్జి, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, కౌన్సిలర్ యాతం జ్యోతి, యాతం మేరిబాబు, సునీల్, మల్లెల లలిత రాజశేఖర్, కలవకూరి యానాదిరావు, మించాల సాంబశివరావు, షేక్ కబీర్, షేక్ సుభానీ, గోలి రవి, మామీడాల సుబ్బారావు, దాసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

1న రెవెన్యూ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - బాపట్ల

రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు మొదలు అన్నీ స్థాయిల ఉద్యోగుల సమస్యలపై అక్టోబర్ 1న జరిగే 17వ రాష్ట్ర రెవెన్యూ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని రెవెన్యూ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా రెవిన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ భవనంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో పెరుగుతున్న పని భారం, ప్రభుత్వం నుండి బడ్జెట్ మంజూరు కాక అనేక కార్యక్రమాలకు స్వంత ఖర్చులు పెట్టుకుంటూ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొం టున్నారని అన్నారు. రీ- సర్వే విషయంలో లెక్కకు మించి పెడుతున్న టార్గెట్లు పూర్తిచేయలేక విపరీతమైన ఒత్తిడిలో రెవిన్యూ సిబ్బంది మగ్గిపోతున్నారు. ఓటర్ల జాబితా సవరణలు రీ- వేరిఫికేషన్ చేయడంలో తగిన సమయం ఇవ్వకుండా తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 1న నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి బాపట్ల జిల్లా నుండి ప్రతి

రెవెన్యూ అసోసియేషన్ సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు

రెవెన్యూ ఉద్యోగి, గ్రామ రెవెన్యూ సహాయకుల నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు అందరూ హాజరు కావాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామిసెట్టి వెంకట రాజేష్, రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు సాంబశివరావు, సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రంహయ్య, జిల్లా అధ్యక్షులు సిహెచ్ సురేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి ఓంకార్, కోశాధికారి కె శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కె నెహ్రూ బాబు, ఆర్ వాసుదేవరావు, ఎం మాధవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

అభివృద్ధి జగన్ ధ్యేయం

ప్రజాశక్తి - మేదరమెట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 316మందికి పెన్షన్లు వైసిపి ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి సురేష్ బాబు, మండల అధ్యక్షులు సాదినేని ప్రసన్నకుమారి, మండల కన్వీనర్ సాదినేని మస్తానరావు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో వేగేశన నరేంద్రవర్మ

పొత్తు శుభపరిణామం

ప్రజాశక్తి - బాపట్ల : జనసేన, టిడిపి పొత్తు శుభ పరిణామని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం టిడిపి, జనసేన కలసి పనిచేస్తామని చెప్పడం మంచి అంశమన్నారు. రాష్ట్ర ప్రజలను కాపాడటం కోసం, మంచి పాలన అందిచటం కోసం, ప్రజలను, రాష్ట్రాన్ని సైకో పాలన నుండి కాపాడడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి రావడం మేలు జరుగుతుందన్నారు.

నారాయణ స్కూల్ విద్యార్థిని కిడ్నాప్ కలకలం

ప్రజశక్తి - చీరాల

కొత్తపేటలోని నారాయణ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని కిడ్నాప్ జరిగింది అంటూ వచ్చిన ప్రచారం గురువారం కొత్తపేటలో కలకలం సృష్టించింది. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూల్ ఎదురు సైకిల్ పార్క్ చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి ఎక్కించుకుపోయారు. దీంతో వెంటనే స్కూల్ సిబ్బంది విద్యార్థి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. స్కూలుకు చేరుకున్న విద్యార్థిని బంధువులు చిన్నారి స్నేహితులతో

కొత్తపేటలోని నారాయణ స్కూల్

మాట్లాడి వివరాలు సేకరించారు. తొలత కిడ్నాపర్ల పనేనని అనుమానం వ్యక్తం చేశారు. కొంతసేపు హై డ్రామా నడిచింది. ఆ తర్వాత విద్యార్థి తల్లే స్కూల్ బయట పార్కింగ్ ప్రాంతంలో ఉండి పాపను తీసుకెళ్ళిందని నిర్ధారణకు రావటంతో కుటుంబ సభ్యులు, స్కూల్ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

ఎలాంటి కిడ్నాప్ జరుగలేదు

విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబ కలహాల నేపథ్యంలో విడివిడిగా ఉంటున్నారని స్కూల్ ఎఒ అశోక్ తెలిపారు. రాజమండ్రిలో ఉంటున్న విద్యార్థిని తల్లి స్కూల్‌కు వచ్చి పాపను తీసుకు వెళ్ళిందని అన్నారు. విద్యార్థిని తల్లే స్కూల్ బయట నుండి కారులో తీసుకువెళ్ళిందని తమ స్కూల్ లో ఎలాంటి కిడ్నాప్ జరుగలేదని స్పష్టం చేశారు.

ప్రజాశక్తి 5
శుక్రవారం 15 సెప్టెంబరు 2023

దొంగ లోన్లపై విచారణ పూర్తి చేసి..

డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-రేపల్లె

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

డ్వాక్రా మహిళల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, త్వరితగతిన దొంగ గ్రూపుల లోన్లకు సంబంధించిన విచారణ పూర్తి చేసి పేద మహిళలకు న్యాయం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి డిమాండ్ చేశారు. రేపల్లె సీపీఎం కార్యాలయంలో జరిగిన డ్వాక్రా మహిళల సమావేశంలో దొంగ లోన్ల కారణంగా మోసపోయిన మహిళలు మాట్లాడారు. తాము 20 రోజుల నుంచి పోరాటం చేస్తున్నా, సమస్యకు పరిష్కారం చూపించలేదన్నారు. తమ సమస్య పరిష్కారం కోసం మద్దతుగా ఉండాలని కోరారు. రమాదేవి మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో డ్వాక్రాలో ఉన్న పేద మహిళలను టార్గెట్ చేసి ఇంత పెద్ద అవినీతి సుమారు రెండు కోట్ల రూపాయల వరకు జరిగితే జిల్లాలో ఉన్న మెప్మా పీడీ సరిగ్గా స్పందించకపోవడం దారుణమన్నారు. తక్షణం అవినీతి ఎంత జరిగిందో తేల్చి బ్యాంకర్స్ మీటింగ్ ఏర్పాటుచేసి పేద మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆ రకంగా న్యాయంచేయని నేపద్యంలో మహిళలు ఐక్యంగా నిరాహార దీక్షలకు దిగాలన్నారు. సమావేశంలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్, ఐద్వా రేపల్లె పట్టణ కమిటీ కార్యదర్శి షేక్.ఆశ గౌరవాధ్యక్షురాలు ఆర్.నాగమణి, కోశాధికారి షబానా సుల్తానా, ఉపాధ్యక్షులు కె.నాంచారమ్మ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి: ఎంఇఒ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని ఎంఈఓ శివాజీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పాటిమీదపాలెం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడునేడు పనులను పరిశీలించారు. అనంతరం యూపి పాఠశాల, ప్రాథమిక పాఠశాలలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ పాటించాలన్నారు. ఎంఈఓ-1 ఎస్ వెంకటేశ్వర్లు మండలంలోని జివిఎల్‌పురం, పిడతలపూడి ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోతురాజు కాల్వ

ఆధునీకరణ పనులు చేపట్టాలి: సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోతురాజు కాల్వను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

ఆగిపోయిన పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ డిమాండ్ చేశారు. సిపిఎం ప్రచార జాత నగరంలో రెండో రోజు 1వ డివిజన్ నుండి 8వ డివిజన్ వరకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పోతురాజు కాలువను సిపిఎం బందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ 90 కోట్ల నిధులు కేటాయించి పేర్నమిట్ట నుండి కొప్పోలు వైపు పనులు మొదలుపెట్టారని, వాటిని అర్థాంతరంగా ఆపేశారన్నారు. కట్టిన గోడలు పడిపోయే స్థితిలో ఉన్నాయని, నాణ్యత లేకపోవడం, కాంట్రాక్టర్‌కు బిల్లు ఇవ్వకపోవడంతో పనులు ఆగిపోయాయని అర్థమవుతోందన్నారు. వర్షాకాలంలో పనులు ఆగిపోవడంతో పోతురాజు కాలంలో పూడిక ఉండటంతో వర్షపు నీరు కాలనీలలో రోడ్లపై నిలిచే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో విద్యుత్ ఛార్జీలు ఎనిమిది సార్లు పెంచడంతో బిల్లులు పెరిగాయని, విద్యుత్ బిల్లును సంక్షేమ పథకాలకు లింక్ పెట్టడంతో అర్హులైన లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. నగరంలో శ్మశానాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవటానికి ఈ నెల 23న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో ప్రజల అర్జీలు తీసుకొని రావాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు యస్ హుస్సేన్, తంగరాల మహేష్, కొర్నెపాటి శ్రీనివాసరావు, కొమ్మా శ్యామ్, శాఖా కార్యదర్శులు కె.బాలకష్ణ, డి భావనారాయణ, పి.రవి, కె భూలక్ష్మి పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

కనిగిరి: ఈ నెల 16న సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోరుబాట పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం కనిగిరి పట్టణ కమిటీ కార్యదర్శి పీసీ కేశవరావు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు ప్రజా సమస్యలపై దష్టి పెట్టాలని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటి కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని కోరారు. సొంత ఇంటి స్థలం లేని వారికి మరియు ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, ప్రభుత్వ అసైన్మెంట్ భూముల్లో వేసిన అక్రమ వెంచర్లను తొలగించి సెటిల్మెంట్ భూముల్లో వేసిన వెంచర్లకు అప్రూవల్ ఇవ్వాలని కోరారు. కనిగిరి పట్టణంలో ఇంటింటికి కులాయిలు ద్వారా సురక్షిత జలాలు అందించేందుకు చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను 50 పడకల నుంచి వంద పడకల వైద్యశాలగా అప్ గ్రేడ్ చేయించి మత్తు వైద్యునితో పాటు సిబ్బందిని నియమించి వైద్య సేవలు సమర్థవంతంగా అందేల చూడాలన్నారు. టిడ్కో గహాల నిర్మాణం పూర్తిచేసే లబ్ధిదారులకు పంపిణీ చేసేలా రూ.100 కోట్లు కేటాయించాలని అన్నారు. జగనన్న కాలనీలోని గహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నరేంద్ర, ఆర్.ఏడుకొండలు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడం..

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు
- తెలుగుదేశం నేతలను పరామర్శించిన దామచర్ల, రియాజ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి నాయకులు, కార్యకర్తలపై వైసిపి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. ఈ నెల 12న బంద్ సందర్భంగా 12 మంది టిడిపి నేతలపై కేసులు నమోదు చేయగా వీరిలో ఐదుగురు టిడిపి నాయకులు మేడికొండ మోహన్‌రావు, బత్తినబోయిన శ్రీనివాసరావు, మందపాటి రంగ, కె.వెంకట్రావు, ఎం.పవన్‌ను పోలీసులు అరెస్టు చేసి ఒంగోలు సబ్ జైలుకి తరలించారు. సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న నాయకులను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఇరు పార్టీల నాయకులు గురువారం పరామర్శించారు. మీరు ధైర్యంగా ఉండాలని, కుటుంబాలకు అండగా ఉంటామని ఇరు పార్టీల నేతలు వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉంచారన్నారు. ఆయన అరెస్టును ఖండిస్తూ టిడిపి జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ బంద్‌కు పిలుపునిస్తే ఒంగోలులో బంద్‌ను శాంతియుతంగా నిర్వహించామన్నారు. బంద్‌లో భాగంగా ఒంగోలులో ఓ షాపును మూయించే ప్రయత్నంలో టిడిపి నాయకులు 12 మందిపై సెక్షన్ 307లో హత్యాయత్నం కేసు నమోదు చేశారన్నారు. వైసిపి నాయకులు షాపు యజమానిపై ఒత్తిడి తెచ్చి.. పోలీసుల సాయంతో టిడిపి నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేయటం దుర్మార్గమన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్‌పి మలికాగర్గ్, పోలీసు అధికారులు ఆలోచన చేయాలని సూచించారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు చెప్పినట్లు కొందరు పోలీసులు వ్యహరిస్తున్నారని, తమ కుమారుడు ఏమీ చెబితే అది చేయాలని ఎమ్మెల్యే బాలినేని సూచించటం సరైన పద్ధతి కాదన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఈ విధంగా చేస్తే బాలినేని కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, వైసిపి నాయకులకు వడ్డీతో సహా చెల్లిస్తామని తెలియజేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ 73 ఏళ్ళ వయస్సులో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేయటం దారుణమన్నారు. ఎన్ని కేసులు పెట్టినా రాష్ట్ర ప్రజల కోసం ఆయన ఆలోచన చేస్తున్నారన్నారు. బంద్ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీ మద్దతు ప్రకటించి విజయవంతం చేసిందన్నారు. బంద్ సందర్భంగా ఒంగోలులో టిడిపి నాయకులపై పోలీసులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని రియాజ్ హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టివి శ్రీరామ్మూర్తి, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, షేక్ కఫిల్ బాషా, బొల్లినేని వాసుకృష్ణ, బండారు మదన్, నండూరి చంద్ర, కసుకుర్తి అంకరాజు, జనసేన పార్టీ నాయకులు చిట్టెం ప్రసాద్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రహరీ నిర్మాణానికి అంచనాలు పంపాం..'

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలకు ప్రహరీ గోడ ఉందని, ఉత్తరం వైపు ఒక 60 మీటర్ల మేర ప్రహరీ గోడ కూలిపోయిందని అంచనా తయారుచేసి.. పై అధికారులకు పంపించినట్లు ఒంగోలు రిమ్స్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ గురువారం తెలిపారు. ప్రజాశక్తి దినపత్రిక జిల్లా టాబ్లాయిడ్‌లో ఈ నెల 13న 'ప్రారంభానికి సిద్ధమైన ప్రభుత్వ వైద్యశాల' అనే కథనానికి స్పందించారు. ప్రధాన ద్వారం ద్వారా 108 వాహనాలు, వైద్య సిబ్బంది వాహనాలు, రాకపోకలు జరుగుతున్నట్లు చెప్పారు. పోస్టుమార్టం గది నిర్మాణం అగ్రిమెంట్‌లో పొందుపరచబడలేదని చెప్పారు. అంచనా తయారు చేసి పై అధికారులకు పంపినట్లు తెలిపారు. డ్రైనేజీ పైపులన్నీ ఆమోదిత డ్రాయింగ్స్ ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

పాత నేరస్తులపై నిఘా ఉంచాలి

- పెండింగ్ కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించాలి - జిల్లా నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వినాయక చవితి పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. గురువారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పందిళ్లు,మండపాలలో వినాయకుని ప్రతిమలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీస్ అనుమతి పొంది, పోలీస్ శాఖ సూచించిన నియమనిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కొన్ని ప్రదేశాలలో జరిగిన అవాంఛనీయ ఘటనలను దష్టిలో ఉంచుకొని, అటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో వినాయక ప్రతిమలు ఏర్పాటు విషయంలో, నిమజ్జనం, ఊరేగింపు కార్యక్రమాలలో గొడవలకు పాల్పడిన వారిని బైండోవర్ చేయాలన్నారు. వినాయక చవితి పండగ రోజున మరియు వినాయక ప్రతిమలు నిమజ్జనం చేసే రోజులలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు. సముద్రం తీరం వెంబడ గజ ఈతగాళ్లను ఎక్కువ సంఖ్యలో నియమించాలన్నారు, అదేవిధంగా సముద్రంలో నిర్దిష్ట లోతులో కర్రలు పాతి వాటికి ఎరుపు రంగు జెండాను ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైనా ఆ పరిధి దాటి సముద్రంలోకి వెళుతుంటే వారిని హెచ్చరించడానికి సరైన అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలన్నారు. సముద్రంలో పడవలతో గస్తీ నిర్వహిస్తూ ఉండాలన్నారు. రౌడీ, సస్పెక్ట్ షీట్లను అప్డేట్ చేయాలన్నారు. గతంలో వారిపై నమోదైన కేసు యొక్క స్థితిని, ఇటీవల కాలంలో ఏదైనా స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడినట్లయితే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన ముద్దాయి బెయిల్‌పై వచ్చినట్లయితే అతడు తిరిగి మరొక నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదని భావిస్తే వెంటనే అతడిని బైండోవర్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. రౌడీ, సస్పెక్ట్ షీటర్స్‌పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక్కొక్క గ్రామానికి ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించి, ఆ కానిస్టేబుల్ వారంలో రెండు సార్లు అతనికి కేటాయించిన గ్రామాన్ని సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేర సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం కేసులలో సమర్ధవంతమైన దర్యాప్తు నిర్వహించి పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించిన పోలీస్ అధికారులకు, కోర్టులలో నేరస్తులకు శిక్ష పడేవిదంగా సమర్ధవంతమైన ట్రైల్ మానిటరింగ్ చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పి పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పిలు టి.వెంకటేశ్వర్లు, ఎస్. ప్రసాద్ రావు, టి.మురళీకష్ణ , ఎస్సీ - ఎస్టీ సెల్ డిఎస్పి ఏ.వి రమణ , ఏ.ఆర్ డి.ఎస్.పి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

అంగనవాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ

పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం

ప్రజాశక్తి - పంగులూరు

పుష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుందని, ప్రతి ఒక్కరూ పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని కస్యాపురం అంగన్వాడీ కేంద్ర టీచర్ పి సుమలత కోరారు. అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు జరిగాయి. ప్రభుత్వం భావితరాలను ఆరోగ్య వంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో బాలింతలు, గర్భవతులు, కిశోర బాలికలు, పిల్లలకు పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలకు టిహెచ్ఆర్, వైఎస్ఆర్ కిట్లను గ్రామ పెద్దలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ సరళ, ఆశా వర్కర్ శివ పార్వతి పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ టి ఝాన్సి అన్నారు. మండలంలోని పావులూరు, వంకాయలపాడు అంగన్వాడి కేంద్రాలలో గురువారం జరిగిన పౌష్టికాహార వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పావులూరు సర్పంచ్ లుధియమ్మ, ఇడుపులపాడు సెక్టారు సూపర్ వైజర్ కె ఉషాకుమార్, ఎంఎల్హెచ్పి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

చిన్ననాటి నుండి పొదుపు చేస్తే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని ఎంఇఒ పి వెంకట్రామయ్య అన్నారు. జనంలోకి మనం అనే పిలుపులో కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక రోటరీ భవన్లో ప్రత్యేక ఆధార్ క్యాంపు, సేవింగ్స్ ఖాతా ప్రారంభమేళా పోస్టల్ శాఖ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ కోరారు. ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని అన్నారు. హై స్కూల్ హెచ్ఎం విద్యార్థులకు ఇప్పటినుంచే పొదుపు ఆవశ్యతను వివరించాలని చెప్పారు. ఎల్ఈడి ద్వారా పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ పథకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగభైర శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ఎంఈఓ ఎం సత్యనారాయణ, పోస్టల్ ఏఎస్పి శివరామకృష్ణ, పర్చూరు పోస్ట్మాస్టర్ కోడూరి బ్రహ్మాచారి పాల్గొన్నారు.

దోమల నివారణ మందులు చల్లుతున్న పంచాయితీ సిబ్బంది

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రామంలో మురుగునీటి కారణంగా దోమలు వృద్ధి చెంది డెంగి వ్యాధికి కారణమయ్యాయి. మురుగు నిలవ ప్రాంతంలో ఓ డెంగ్యూ జ్వరం కేసు వెలుగులకు రావడంతో పంచాయతీ, వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. గ్రామంలో దోమల నివారణకు పాగింగ్ చేపట్టారు. ఎనిమిదవ వార్డులో రోజుల తరబడి మురుగునీరు గృహాలు చుట్టుముట్టి దోమల బెడదకు ఇళ్లు వదిలి వెళ్ళిన ఘటనలు ఉన్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో పంచాయతీ అధికారులు కదిలారు. గత రెండు రోజుల క్రితం మురుగునీటిపారుదలకు చర్యలు చేపట్టగా గురువారం దోమల నివారణకు అవసరమైన మందులు చల్లించారు. సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి రాత్రి సమయంలో కూడా సిబ్బందితో బైటెక్స్ ఫాగింగ్ నిర్వహించారు. వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక స్టాండు సెంటర్లో జె పంగులూరు మండలానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు గురువారం నిరాహార దీక్షలు చేశారు. టిడిపి నాయకులు కరి సుబ్బా రావు, కుక్కపల్లి ఏడుకొండలు, రావూరి రమేష్, వరపర్ల సుబ్బారావు, చక్రవరం శివరాజు, తెలగతోటి రాధాకృష్ణ, గుర్రం రాజశేఖర్, ఉన్నం రవికుమార్, చింతల సహదేవుడు, దాసరి హనుమంతరావు, ఎల్లాల నాగిరెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, స్వామి, చిన్న, పెంట్యాల దశరథ, రామాంజనేయులు దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో నాగనేని రామకృష్ణ, మన్నం త్రిమూర్తులు, కుందారపు రామారావు, వడ్లపల్లి పూర్ణచంద్రరావు, ఎర్రాకుల రామాంజనేయులు, దామా సురేంద్ర, అంకం నాగరాజు, బి వీరాంజనేయులు, బచ్చుల వాసు, షేక్ మహబూబ్, బాపయ్య, చేబ్రోలు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. టిడిపి దీక్షలకు సిపిఐ నాయకులు కెవిఎల్డి ప్రసాద్, తన్నీరు సింగరకొండ, తుమ్మల

బాపట్లలో టిడిపి నిరసన దీక్షలో నరేంద్రవర్మ

పూర్ణచంద్రశేఖర సంఘీభావం తెలిపారు.

రేపల్లె : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జరిగిన దీక్షల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడారు. ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో రిలే దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో అనగాని శివప్రసాద్, పంతాని మురళీధర రావు, దున్న జయప్రద, గోగినేని వసూద, జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ, యాలవర్తి లక్ష్మీ, గౌరీ రామ కుమారి, మాన్యం శివమ్మ, మోర్ల అరుణ కుమారి, నాగశ్రీ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వద్ద దీక్షలు జరిగాయి. సాయంత్రం మాజీమంత్రి నక్కా ఆనందబాబు దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. శుక్రవారం నుండి కొల్లూరు మండలంలో దీక్షలు ప్రారంభం అవుతాని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన్ ప్రసాద్, జొన్నలగడ్డ విజయబాబు, వాకా శేషుబాబు ఉన్నారు.

అద్దంకి టిడిపి నిరసన దీక్షలో నేతలు

కారంచేడు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. చంద్రబాబుకు అండగా నిలవాలని ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు యార్లగడ్డ రజిని, పి ఆదిలక్ష్మి, మద్దుకురి అన్నంతమ్మ, పాతురి ఆదిలక్ష్మి, పోతిని హైమా పాల్గొన్నారు.

బాపట్ల : కుట్రపూరితంగా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. గురువారం జరిగిన దీక్షల్లో కర్లపాలెం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చీరాల : రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతోందని టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో రిలే దీక్షలు చేశారు. దీక్ష శిబిరంలో టిడిపి యువనేత అమర్, నాసిక వీరభద్రయ్య, గజవల్లి శ్రీనివాసరావు, తేలప్రోలు నాగేశ్వరరావు, కుంచాల రామాంజనేయులు, కౌతరపు జనార్దన రావు, షేక్ కరీముల్లా, నజీర్ దూదేకుల, షేక్ రజాక్, షేక్ గౌస్, యర్రా శివ మల్లేశ్వరి, పాకల పాండు, కౌతరపు నాగేశ్వరి, లావేటి శ్రీనివాస్ తేజ, పులిపాటి శేఖర్, ఎస్కె లాల్ అహ్మద్, బుర్ల రోశయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిలో కర్లపాలెం వెనుకబాటు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్లపాలెం

రాష్ట్రంలోనే కర్లపాలెం మండలం అభివృద్ధిలో బాగా వెనుకబడి ఉందని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అహర్నిశలు కష్టపడి అభివృద్ధి దిశలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అయితే కర్లపాలెం మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్న విషయం సిఎం దృష్టికి వెళ్లిందని తెలిపారు. వెంటనే మండలంలో పెండింగ్లో ఉన్న పనులు పూర్తిచేయాలని అన్నారు. నూతన భవనాల నిర్మాణం పూర్తి చేసిన వెంటనే బిల్లు మొత్తం మంజూరు అవుతాయాని అన్నారు. బిల్లు పడవనే అపోహ వద్దని అన్నారు. కార్యక్రమంలో డిపిఒ దాసరి రాంబాబు,

మండల సర్వసభ్య సమావేశంలో ఎంఎల్ఎ కోన రఘుపతి

ఎఎంసి చైర్మన్ సీతారామిరెడ్డి, ఎంపీపీ యారం వనజ, జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్బారావు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, ఆసిఫ్ ఆలీ పాల్గొన్నారు.

సరళకుమారి, జయరాజులకు సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దడంలోనే ఉపాధ్యాయులకు నిజమైన ఆనందమని ఎంఈఓలు సుబ్రహ్మణ్యం, సుధారాణి అన్నారు. ఈపురుపాలెం జెడ్పి బాలికోన్నత పాఠశాలలో సోషల్ టీచర్ డి సరళ కుమారి, పీడీ ఎన్ రోజ్ హెల్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు వచ్చిన సందర్భంగా సత్కరించారు. విద్యార్థుల ప్రతిభకు గుర్తులే ఉపాధ్యాయులకు అవార్డులని అన్నారు. జెడ్పిటిసి పద్మనీ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహాలను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు దాసరి సరళ కుమారి, జయరాజ్ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం హనీర, మాజీ ఎంఇఓ ఝాన్సీ, సుధాకర్, ఎస్ఎంసి చైర్మన్ శ్రీకాంత్, శ్రీవల్లి, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం: ఎంపీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండలంలోని ప్రజ్ఞం పంచాయతీలో గురువారం గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వికలాంగురాలైన చిన్నారికి పెన్షన్ రావడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఫిర్యాదుతో సచివాలయ ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ చిన్నారికి దగ్గరుండి పెన్షన్ వచ్చేలా చూడాలని ఆదేశించారు. పెన్షన్ వచ్చే వరకు సదరు ఉద్యోగి జీతం నుంచి నెలకు రూ.3 వేలు ఇవ్వాలని ఆ ఉద్యోగిని ఆదేశించారు.

గడప గడపకు కార్యక్రమంలో ఎంపి మోపిదేవి వెంకటరమణ

కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.

ఎంఇఒలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఎంఇఒలకు ఘన సన్మానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక ఎంఆర్సి భవనంలో ఎంఇఒ2గా బాధ్యతలు చేపట్టిన దార్ల దినేష్ను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సమైక్య వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. దార్ల దినేష్ త్రిపురాంతకం మండలంలో హెచ్ఎంగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంఈఓగా వచ్చారు. ఎంఈఓ1గా పని చేస్తున్న వేమవరపు కోటేశ్వరావును సన్మానించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, అద్దంకి బిఎస్పి కన్వీనర్ మందా జోసెఫ్, ఎర్రమోతు శంకరరావు, జ్యోతి డేవిడ్ పాల్గొన్నారు.

నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలి: కరణం

ప్రజశక్తి - చీరాల

కాంట్రాక్టర్లు నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని ముంతావారి సెంటర్లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులను గుర్తించి నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టామన్నారు. పట్టణ ప్రధాన కూడలైన ముంతా వారి సెంటర్, మసీద్ సెంటర్లో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయా ప్రాంతాలలో మురుగునీరు పారుదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో

డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కరణం బలరామకృష్ణమూర్తి

తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ డిఇ ఐసయ్య, కట్ట రవి ఉన్నారు.

ఉత్సాహంగా పాఠశాల స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక కెఎస్‌కె బాలికల జూనియర్, డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభమ య్యాయి. ఈ క్రీడా పోటీలను ఎంపిపి డివి లలిత కుమారి, ఉపాధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి ప్రారంభించారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థుల ను ఎంపిక చేస్తామని ఎంఈఓ పులి లాజర్, దేవరాజ్ తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాల, బాలికలు పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : చదువుతోపాటు ఆటలు కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని

ప్రారంభిస్తున్న ఒంగోలు జెడ్‌పి వైస్‌చైర్మన్

బట్టిప్రోలులో మండల స్థాయి ఆటల పోటీలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. మండలంలోని వలపర్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బాలబాలికల ఆటల పోటీలు ప్రారంభిం చారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంత గానో తోడ్పడతాయని అన్నారు. అనంతరం హెచ్‌ఎం మన్నం నిర్మల రూబెన్, మార్టూరు ఎంఈఓలు వస్రాం నాయక్, ప్రేమలత, విద్యా కమిటీ చైర్మన్ ఆదినారాయణ, పిడిలు రవి దేవరాజ్, తాళ్లూరి యాకోబు, జేసీఎస్ కన్వీనర్ గర్నెపూడి రవిచంద్, ఎంపీటీసీ మూకిరి డేనియల్ పాల్గొన్నారు.

చీరాల : పట్టణం ఎన్ఆర్అండ్‌పీఎం హై స్కూల్ ప్రాంగణంలో బాపట్ల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 20సీనియర్ ఫుట్బాల్ సెలక్షన్ పోటీలు జరిగాయి. ఫుట్బాల్ క్యాంప్ ఇంచార్జ్ ప్రేమయ్య, దేవదాస్, దేవదానం, ప్రసన్న బాలసౌరి, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

పర్చూరు : పాఠశాల క్రీడా సమాఖ్య ఆటల పోటీలు మండలంలోని నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో గురువారం జరిగాయి. పోటీలను ఎంఇఒ ఎంవి సత్యనారాయణ, పి వెంకట్రామయ్య ప్రారంభించారు. పోటీలలో 13ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 250మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో గెలిచిన క్రీడాకారులు ఇంకొల్లులో జరిగే నియోజకవర్గస్థాయి ఆటల పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు.

హిందీ బాషతో మెరుగైన ఉపాధి అవకాశాలు

హిందీ బాషా దినోత్సవ వేడుకల్లో వక్తలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

దేశ బాషల్లో హిందీ ప్రథమ స్థానంలో, ప్రపంచంలో ద్వితీయ స్థానంలో ఉందని సాహితీ భారతీ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ పేర్కొన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన హిందీ భాషా దినోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు. సభలో హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ హిందీ భాషను జాతీయ భాషగా గుర్తిస్తూ 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351 ఒకటవ అధికరణంలోని 8వ షెడ్యూల్లో పేర్కొన్నారని తెలిపారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రిరావు, ఆదం షఫీ, కస్తూరి శ్రీనివాసరావు, షేక్ నిహాల్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు, రెంటాల మురళీ రాధా, కృష్ణ మూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక ఆదర్శ హైస్కూలులో హిందీబాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ భాష గొప్పతనాన్ని పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయ భాస్కర్ వివరించారు. హిందీ పండిట్ పి ఆయేషా, శ్రావణి, టి శ్రీలతను సత్కరిం చారు.

హిందీ బాషా దినోత్సవ సభలో జిలాని

వేటపాలెం : ప్రపంచం లో హిందీ భాష ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని, మన జాతీయ భాష హిందీ నేర్చుకుంటే మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ఎంఇఓ ఇసునూరి పురుషోత్తం అన్నారు. పందిళ్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హిందీ శాఖాధిపతి శంఖం లలితా పరమేశ్వరి ఆధ్వర్యంలో హిందీ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా హిందీ భాషా ప్రచారకులు, ప్రముఖ కవులు మైథిలీశరన్‌గుప్త, వ్యావహార్ రాజేంద్ర సింహ్ చిత్ర పఠాలకు పుష్పాంజలి ఘటించారు. హెచ్‌ఎం బి వెంకటేశ్వరరావు, ప్రసన్నాంజనేయులు ఉపాధ్యాయులు ఉమ్మిట్టి వేణుగోపాల రావు, చెరుకూరి భవానిదేవి, లక్ష్మీ నరసింహం, శేఖర్ రావు, కటకం వెంకట నారాయణ, బుద్ధి వెరావానరావు, విజయ వర్ధన్ రాజు, ఎద్దు రత్నం, శివశంకర్, చైతన్య పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని ఉప్పుటూరు ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలు జరిగాయి. మండల స్థాయి హిందీ క్విజ్ పోటీలు నిర్వహించారు. చెరుకూరు, వీరన్నపాలెం, ఉప్పుటూరు ఉన్నత పాఠశాలలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. చిత్రలేఖనం, వక్కృత్వ పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం వసుంధర దేవి అధ్యక్షతన జరిగిన సభలో హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమం తరావు, రాజశేఖర్, కిషోర్, పుష్పలత, నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

చీరాల : హిందీ పట్ల అందరూ మక్కువ చూపాలని పేరాల హై స్కూల్ హెచ్‌ఎం బి సాల్మన్‌రాజు అన్నారు. ఎఆర్ఎం ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, హిందీ ప్రాజెక్టులు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో కె సుశీల, ఎం కృష్ణమోహన్, విజయలక్ష్మి, పవని భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : హిందీ నేర్చుకోవడం ద్వారా బహుళ ప్రయోజనాలు కలుగుతాయని గుళ్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ ఎం విజయ కిషోర్ బాబు అన్నారు. హిందీ పండిట్ టి అనుపమ, హెచ్‌ఎం కోనేటి కవిత హిందీ ప్రాధాన్యత వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాకా శ్రీనివాసరావు, జకరయ్య పాల్గొన్నారు.

అధికలోడు వేస్తే జరిమానా

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అధిక లోడు వేసి వాహనాలు నడిపితే జరిమానా తప్పదని బాపట్ల సేబ్ సీఐ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలో అధిక ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్ లారీని గురువారం అదుపులోకి తీసుకొని రూ.10వేలు అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. లెక్క ప్రకారం ఉండాల్సిన బరువు కంటే అధికంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. ఇసుక లారీలు తీసుకెళ్లే వారు తప్పకుండా పట్టా కప్పాలని సూచించారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ రూతమ్మ

రికార్డులు సక్రమంగా ఉండాలి

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని కొత్తపేట పంచాయతీ సచివాలయంలో రికార్డులను ఎంపీడీవో చింతల రూతమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూమెంట్ రిజిస్టర్ లో కచ్చితంగా సంతకాలు పెట్టాలని, నిబంధనల మేరకు సిబ్బంది నడుచుకోవాల్సిందేనని హెచ్చరించారు.

బ్యాంకుల్లోనే పొదుపు చేసుకోండి

లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకృష్ణ

ప్రజాశక్తి - పంగులూరు

కష్టపడి సంపాదించుకున్న డబ్బును బ్యాంకుల్లోనే పొదుపు చేసుకోవాలని, అధిక వడ్డీలకు ఆశపడి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు, గొలుసుకట్టు కంపెనీలు మాయలో పడి మోసపోవద్దని లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ శివకృష్ణ కోరారు. ముప్పవరంలో రిజర్వ్ బ్యాంక్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్య అవగాహన గురువారం నిర్వహించారు. బ్యాంకుల్లో రుణం తీసుకుంటే సులభ వాయిదాలతో అతి తక్కువ వడ్డీతో చెల్లించు కోవచ్చని చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో ఎక్కువ

మాట్లాడుతున్న లీడ్‌బ్యాంకు మేనేజర్

వడ్డీలకు అప్పులు తీసుకొని ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఆర్థిక నిపుణులు రఘురామయ్య, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ బ్యాంకులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. కార్యక్రమాన్ని అవార్డు స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ రమణయ్య నిర్వహించారు. అవార్డు కళాజాత బృందం ప్రదర్శించిన పాటలు, నాటికలు ప్రజలను ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో కోటక్ మహేంద్ర బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.20 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానంకు రు.20లక్షల సిజిఎఫ్ విధులు మంజూర య్యాయి. ఈ పనులకు గ్రామ కంట్రిబ్యూ షన్ కింద రు.2లక్షల విలువైన చెక్కును సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు గురు వారం ఓలేరులో జరుగుతున్న గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో

చెక్కు అందజేస్తున్న సర్పంచి కోటేశ్వరరావు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నేరుగా నాగార్జున చేతుల మీదగా దేవస్థానం ఈవో జివిఎల్ కుమార్‌కు అందజేశారు. ఈ నిధులతో దేవస్థాన ముఖమండపం, దేవాలయంలో అవసరమైన మరమ్మ త్తులు, రంగులు వేయుటకు వినియోగి స్తామని ఈవో తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మాచర్ల హేమ సుందరరావు, జొన్నాదుల శరత్, మాచర్ల తులసి రంగారావు ఉన్నారు.

రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ చేస్తున్న న్యాయవాది రాంజీ

రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె : రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జైభీం భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ పేర్కొన్నారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో గురువారం భారత రాజ్యాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంను నిర్మించుకు న్నామని చెప్పారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయ ఆలోచనలతో పాటు భావ ప్రకటన స్వేచ్ఛను అంతస్తులు అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు రాజ్యాంగం మనకు అవకాశం కల్పించిం దన్నారు. ప్రతి ఒక్కరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించు కోవడానికి రాజ్యాంగం దోహదపడుతుందని చెప్పారు. కనుక పౌరులందరూ రాజ్యాంగాన్ని చదివి హక్కులు, విధులు, బాధ్యతలతో సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు కర్రా ప్రతాప్, నల్లూరి వెంకటేశ్వరవు, నాలాది పోతురాజు, రేవు నాగరాజు, ఎం వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

విద్యార్థిని స్కూల్ ఫీజు చెక్కు అందజేస్తున్న పుట్టంరాజు

విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అద్దంకి : విశ్వభారతి కళాశాలలో చదువుతున్న కనపర్తి లక్ష్మీ గిరజకు మొదటి సంవత్సరం ఇంటర్ ఫీజు నిమిత్తం రూ.10వేలను జై పరశురామ్ – అద్దంకి సంస్థ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి గురువారం అందించారు. వచ్చే సంవత్సరం ఈ విద్యార్థినికి చదువుకు అయ్యే ఖర్చు కూడా తామే సమకూర్చుతామని తెలిపారు. విద్యార్థిని చదువుకోసం ఆర్థికంగా సహకరిస్తున్న సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి ప్రిన్సిపాల్ శివారెడ్డి, లక్కరాజు శేఖర్ పాల్గొన్నారు.

విజేతలైన క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బొమ్మనంపాడు విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - అద్దంకి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్‌లో భాగంగా మండల స్థాయిలో జరిగిన సెలెక్షన్ లలో బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభతో రాణించారు. టెన్నికాయిట్ సీనియర్‌లో గుర్రం ఆకాష్, తగిరస పూర్ణమణికంఠ, సీనియర్ బాలికలలో అమర్నేని లక్ష్మీ త్రివేణి, నల్లమోతు చందన, జూనియర్ బాలురలో కామేపల్లి సాయిభరత్, కంచర్ల సాంబశివ, జూనియర్ బాలికల విభాగంలో గుర్రం నవ్య, తన్నీరు జ్యోతీశ్వరి, జూనియర్ బాలికలు షాట్ పుట్ లో గుర్రం నవ్య సెకండ్ ప్లేస్ సాధించారు. అసెంబ్లీ స్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపీకవడం పట్ల విద్యార్థులను, శిక్షణ నిచ్చిన పిఇటి కె హనుమంతరావును పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణమూర్తి, ఎస్ నాగేశ్వరరావు, కోవి శ్రీనివాసరావు, పి శంకరరావు, ఎం శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, పి వెంకట్రావులు అభినందించారు.

ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతులు పండించిన ధాన్యం సేకరణకు యంత్రాంగం సిద్ధం కావాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్‌బాషా ఆదేశించారు. ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లుల అసోసియేషన్ నాయకులతో గురువారం స్థానిక కలెక్టరు ఛాంబర్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో ఏలాంటి సమస్యలు రాకుండా పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. బాపట్ల జిల్లాలో 1.50 లక్షల ఎకరాలలో ధాన్యం పంటను రైతులు సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఈ-క్రాప్ బుకింగ్ జరుగుతున్న నేపధ్యంలో పంటల సాగు ఆధారంగా ధాన్యం సేకరణకు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సుమారుగా 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం వుందని చెప్పారు. జిల్లాలో 390 రైతు భరోసా కేంద్రాలు వుండగా, 150 రైతుభరోసా కేంద్రాల పరిధిలో ధాన్యం పంట సాగవుతుందని ప్రాథమికంగా గుర్తించామన్నారు. నవంబరు నెలాఖరులో ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించడానికి అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం మౌఖిక ఆదేశాలకు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అవసరమైన సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో 78 రైస్ మిల్లులను పరిశీలించి వాటి సామర్థ్యంపై ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ధాన్యం సేకరణకు అవసరమైన గోనెసంచులు మండల తహశీల్దార్ల ఆధీనంలో ఉంచాలని కలెక్టరు రంజిత్ బాషా తెలిపారు. జిల్లాకు 21 లక్షల గోనెసంచులు అవసరం అవుతాయని అధికారులు గుర్తించారన్నారు. వాటిని ముందస్తుగా సమకూర్చుకోవాలన్నారు. ప్రతి మండల తహశీల్దార్ పరిధిలో 30 వేల చొప్పున గోనెసంచులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ కోసం నియమించే ప్రత్యేక అధికారుల ఆధీనంలో తేమ యంత్రాలు ఉండాలని కలెక్టరు ఆదేశించారు. ప్రస్తుతం 319 యంత్రాలు ఆర్.బి.కెల పరిధిలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆర్.బి.కె.లు, మిల్లుల వద్ద ధాన్యంలో తేమ శాతం భేదాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ధాన్యం సేకరణ కేంద్రానికి అవసరమైన సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్, హెల్పర్లను నియమించుకోవాలని కలెక్టరు ఆదేశించారు. కేంద్రాలలో సిబ్బంది కొరత, ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ధాన్యం సేకరించిన తదుపరి మిల్లులకు తరలించే వాహనాలకు జి.పి.ఎస్ ట్రాకింగ్ విధిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల యజమానులు పలు సమస్యలను కలెక్టరు దృష్టికి తెచ్చారు. పెండింగ్ లో ఉన్న బాయిల్డ్ రైస్ తయారీ చార్జీలను మిల్లులకు విడుదలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మిల్లులతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పంద పత్రాలను తెలుగుభాష లోనే ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి విలియమ్స్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీలక్ష్మి, డి.సి.ఓ రామారావు, రైస్ మిల్లుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, ఎఫ్.సి.ఐ మార్క్ ఫెడ్, తూనికలు కొలతల శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాలనీలో పరిశీలిస్తున్న వరికూటి

చెంచుల కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా..

వైసీపీ కొండపి ఇన్‌ఛార్జి వరికూటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని చెంచుల కాలనీ సమస్యలు పరిష్కారం చేస్తానని కొండేపి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ వరికూటి అశోక్‌బాబు అన్నారు. గురువారం చెంచులు కాలనీని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉందని ఉన్న రెండు బోర్లు కూడా చెడిపోయే ఉన్నాయని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వివరించారు. పక్కన మురుగునీరు అధికంగా ఉండడం పందులు వచ్చి ఆ మురికి నీటిలో ఉండటంవల్ల ఇబ్బందులు పడుతున్నామని అక్కడ ప్రజలు వివరించారు. నేటి సమస్య తీర్చేందుకు తక్షణమే బోరు వేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. వీరివెంట వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ షేక్.సలీంభాష, పిట్టా బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకానికి అర్హులను గుర్తించండి

కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిఎం విశ్వకర్మ పథకం ప్రయోజనాన్ని పొందేందుకు అర్హులను గుర్తించాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభిస్తుండటంతో జిల్లాలో పథకం అమలుచేయడంపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో గుర్తించిన 18 రకాల సంప్రదాయ చేతివత్తిదారులకు టూల్ కిట్ ఇన్సెంటివ్‌లో రూ.15 వేలు ఆర్థిక సహాయం చేయనున్నారన్నారు. చేతివృత్తిదారుల పనిలో నైపుణ్యం పెంచుకునేలా తగిన శిక్షణ ఇచ్చి రోజుకు రూ.500 చొప్పున స్టైఫండ్ ఇవ్వాలని పథక మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. నైపుణ్య శిక్షణ అనంతరం వడ్డీ రాయితీతో బ్యాంకు రుణం కూడా లభించే విషయాన్ని సంప్రదాయ చేతివత్తిదారులకు తెలియజేయాలన్నారు. లబ్ధిదారులను గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గుర్తించాలని, ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వచ్చే వారం మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, సంప్రదాయ చేతివత్తిదారుల సంఘాలతో ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రం నుంచి 1000 అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో నమోదు కాగా, వాటిలో 400 ప్రకాశం జిల్లా నుంచే ఉన్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. మరింత మంది దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పన కోసం విస్తత చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌డిప పీడీ టి.రవి కుమార్, ఎల్‌డిఎం అబ్దుల్ రహీం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, సంప్రదాయ చేతివృత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్